# వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు..

- కృష్ణుడు, గోపికల వేషధారణలో మెరిసిన చిన్నారులు
- జిల్లాలోని పలు ప్రాంతాల్లో అంబరాన్నంటిన సంబురాలు
- ఉత్సాహంగా ఉట్లు కొట్టిన యువతీయువకులు..
- భద్రాచలం రామాయలంలో ప్రత్యేక పూజలు



శామ్, సెప్టెంబర్07(కెరటం ప్రతినిధి)

నల్లని కృష్ణుడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ పిల్లలను కృష్ణుడి వేషధారణలో, గోపికల వేషధారణలో చిన్నారులను అలంకరించుకుని తల్లిదండ్రులు మురిసిపోయారు. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉట్లను కొట్టి సందడి చేశారు. పలు ఆలయాల్లో కృష్ణుడి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక రథాలను ఏర్పాటు చేసి కృష్ణుడు,



రాధామ్మలకు యాత్ర నిర్వహించారు. కృష్ణాష్టమి నేపథ్యంలో ఆలయాల్లో కృష్ణుడికి ప్రత్యేక నైవేధ్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

**కొల్లు పద్మ ఇంట వైభవంగా వేడుకలు..**

ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ ఇంట అంగరంగ వైభవంగా శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీ క్రిష్ణుడికి పూజలు చేసి ఆ చల్లని నల్లనయ్య క్రిష్ణపరమాత్ముడికి ఇష్టమైన అటుకులు, బెల్లం పాయసం, అరటిపండ్లు నైవేద్యంగా పెట్టి అందరం బాగుండాలి అని మొక్కుకున్నారు. చిన్నారులు కొల్లు లోహితాక్ష్, కియాన్ష్‌లను చిన్ని క్రిష్ణుడి లాగా, యషికను గోపిక లాగా చూడముచ్చటగా వేషధారణ చేసి మురిసిపోయారు.





## ఎంతమంది ఉసురు పోసుకొని

# పాలన సాగిస్తారు..!?

- హోంగార్డ్ ఆత్మహత్యాయత్నానికి సీఎం కారణం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

శామ్, సెప్టెంబర్07(కెరటం ప్రతినిధి)

చాలీచాలని జీతాలతో జీవితాలను వెల్లదీస్తున్న హోంగార్డులపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వల్లే హోంగార్డ్ రవీందర్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017 సంవత్సరంలో అసెంబ్లీ సమావేశాల సాక్షిగా హోంగార్డులందరినీ పర్మినెంట్ చేస్తానని, హోం గార్డు లకు ఉద్యోగ భద్రత,ఆరోగ్య భీమా లాంటి సౌకర్యాలు కల్పించి కడుపులో పెట్టుకొని చూసు కుంటా అని హామీ ఇచ్చి కేసీఆర్ మోసం చేసారని ఆరోపించారు. ఆరు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ ఆ హామీ నీటి మీద రాతలా నిలిచిపో యిందని, హోంగార్డ్ లతో వెట్టి చాకిరీ చేయించు



కుంటూ వారికి సకాలంలో జీతాలు సైతం చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్వహించి రిటర్మెంట్ తీసుకున్న తర్వాత వారికి భరోసా కల్పించేందుకు ఏ విధమైన బెనిఫిట్స్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నడిబొడ్డులో ఆత్మహత్యా యత్నం ఘటన జరిగినప్పటికీ ముఖ్యమంత్రికి, హోం మంత్రికి వెళ్లి పరామర్శించే తీరిక లేకపోవడం బాధాకరమన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించే క్రమంలో హోంగార్డులు అహోరా త్రులు శ్రమిస్తున్నారని కొనియాడారు. వారిపట్ల ప్రభుత్వానికి ఏ మాత్రం కనికరం లేదని,తమ న్యాయమైన డిమాండ్ల కోసం హోంగార్డులు సైతం రోడ్లపైకి వచ్చే పరిస్థితిని బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ కల్పించారని అన్నారు. హోంగార్డ్ రవీందర్‌కు ఏదైనా జరగకూడనిది జరిగితే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు,సాయి,పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 'కంట్రీ చికెన్ కో' అవుట్‌లెట్ ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్07(కెరటం ప్రతినిధి)

ప్రపంచంలోనే మొదటి, భారతదేశంలో అత్యంత ప్రీమియం కంట్రీ చికెన్ బ్రాండ్ 'కంట్రీ చికెన్ కో' ఐదో అవుట్‌లెట్‌ను అత్తాపూర్‌లో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి టీ హరీష్ రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు




మాట్లాడుతూ నాటు కోడి ఆరోగ్యకరమన్నారు. రుచిలో నాటు కోడికి మించినది లేదన్నారు. ఈ కంట్రీ చికెన్ బ్రాండ్ మరింతగా విస్తరించాలని అభిలషించారు. ఈ సందర్భంగా రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నాటు కోడి పట్టణాల్లో దొరకడం కష్టమైపోతున్న తరుణంలో అవుట్‌లెట్లను ప్రారంభించడం ముదావహమన్నారు. నాటు కోడి మాంసం రుచే వేరన్నారు.